నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కే పురం, ఫిబ్రవరి 27: చిత్రాలేఅవుట్, హరిపురి కాలనీ, జైన్ మందిర్, కమలానగర్, శారద నగర్, ఆర్కే పురం లెవెన్ కె.వి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్టు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు. చిత్రలేఅవుట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి 11.30 వరకు చిత్రలేఅవుట్, సిరి నగర్ పరిసర ప్రాంతాలు, హరిపురి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు సరోజినీ నగర్, న్యూ హరిపురి కాలనీ, హరిపురి కాలనీ, జనప్రియ గార్డెన్స్ పరిసర ప్రాంతాలు, జైన్ మందిర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జైన్ మందిర్, న్యూ మారుతీ నగర్, బాబు కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతాలు. కమలా నగర్‌ఫీడర్ పరిధిలో సరస్వతి నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమలానగర్, వివేకానంద నగర్ పరిసర ప్రాంతాలు, శారద నగర్ ఫీడర్ పరిధిలో బాపు నగర్, కోదండరాం నగర్, శారద నగర్, రెడ్డి బ్రదర్స్, శారదా థియేటర్, ఉదయ్‌నగర్, ఓల్డ్ సరూర్‌నగర్ త్యాగరాయ నగర్, తిరుమల నగర్ పరిసర ప్రాంతాలు, ఆర్కే పురం ఫీడర్ పరిధిలో ఇందిరానగర్, సౌభాగ్యపురం, ఆర్కే పురం, టెలిఫోన్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

చికెన్‌పై అపోహలు నమ్మొద్దు

అవగాహన కల్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట, ఫిబ్రవరి 27: ఇటీవల చికెన్ తినకూడదని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అపోహాలను ప్రజలు నమ్మొద్దని చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. ఈ విషయమై గురువారం చంపాపేట చౌరస్తా సమీపంలోని ఆర్‌వీఆర్ చికెన్ సెంటర్ వద్ద వెన్‌కాబ్ చికెన్ వారి సహకారంతో చంపాపేట, కర్మాన్‌ఘాట్ చికెన్ షాపుల నిర్వాహకుల అసోసియేషన్ నిర్వహించిన చికెన్‌మేళా కార్యక్రమంలో సామ రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చికెన్ పై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అపోహాలు తొలగి పోయి ప్రజల్లో అవగహన కల్పించాలన్న ఉద్దేశంతో ఆయనే స్వయంగా ఫ్రై చేసిన చికెన్ తింటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చికెన్ షాపుల నిర్వాహకులు ఉడికించిన రెండువేల గుడ్లు , ఫ్రై చేసిన చికెన్‌ను ఉచితంగా ప్రజలకు పంచి పెట్టారు. అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి బాల్‌రాజ్, అసోసియేషన్ సభ్యులు వేణుచౌదరి, రాజవర్ధన్, గణేశ్, వెంకట్‌రెడ్డి, దేవేందర్, కర్ణాకర్‌గౌడ్, నరేందర్, రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి కాలనీ సమస్యలు వివరిస్తున్న డిఫెన్స్ కాలనీ వాసులు

చంపాపేట, ఫిబ్రవరి 27: నియోజకవర్గం పరిధిలో ఎక్కడ సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ డిఫెన్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి, తమ కాలనీలో నిధుల లేమితో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ పునర్నిర్మించేలా చూడాలని, ఇదే విధంగా కాలనీలో నెలకొన్న తాగునీటి లోప్రెషర్ సమస్య, విద్యుత్‌లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి ప్రతం అందజేసినట్లు డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కాలనీ వాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక ఉమామహేశ్వర్, బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, సదానందరెడ్డి కళ్యాణ్ పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

బండ్లగూడ, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని కమిషనర్ శరత్‌చంద్ర కళాశాల యజమానులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రమైన విజ్ఞాన్ కళాశాలలో చైర్మన్ గౌరీ సతీష్‌తో కలిసి గురువారం కమిషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో వసతుల ఏర్పాట్ల గురించి కళాశాల యజమానులను అడిగి తెలుసుకున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే

జవహర్‌నగర్, ఫిబ్రవరి 27: చెత్తాచెదారం పశువులకు ఆవాసంగా నిలుస్తుంది. జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్ ప్రధాన రహదారి పక్కనే చెత్తాచెదారం వేయడంతో పశువులు మేతగా మారింది. దీంతో పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఖాళీ ప్రదేశం ఉండటంతో చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు రోడ్డుపై చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తుంది. రహదారిపై వెళ్ళే వాహనదారులు దుర్వాసనకు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తుంది.కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అనంతగిరి శివాలయంలో ప్రత్యేక పూజలు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 27: శంభో శివశంకర నామ స్మరణతో అత్తాపూర్ పరిసరాలు మార్మోగాయి. చారిత్రాత్మకమైన అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో 50వ మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్ధరాత్రి 12.30 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. మూడో రోజు తెల్లవారుజామున శివ సుప్రభాతం, అభిషేకం, పూజా కార్యక్రమాలు, సర్పదర్శనం తదితర పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వరి స్వామి వార్లకు పుష్పలంకార భూ షణం సందర్భంగా దేవాలయ పరిసరాలు వి విధ రకాల పూలతో అం దంగా ముస్తాబు చేశారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

భరత్ నగర్ సీసీరోడ్ల ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

సైదాబాద్ ఫిబ్రవరి 27: కుర్మగూడ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను గురువారం యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లక్షలాది రూపాయలతో సీవరేజీ పైపు లైన్ పనులు, సీసీ రోడ్లు వేశామని తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలను కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రోడ్లు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మగూడ డివిజన్ కార్పొరేటర్ షప్పాత్ అలీ, యాకుతపుర ఎంఐఎం యువజన నాయకులు యాసీర్ అర్ఫాత్, తెలంగాణ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ, ఎంఐఎం నాయకులు సిరాజ్, ముబీన్ ఖాన్, రబ్బానీ, అక్రమ్, షాజు, వాజీద్ పాల్గొన్నారు.

మహిళా భవనం మరమ్మతులకు నిధులు మంజూరు



కార్పొరేటర్ లచ్చిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సాహెబ్‌నగర్ మహిళా మండలి సభ్యులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 27 : సాహెబ్‌నగర్‌లోని మహిళా సంక్షేమ భవనం అభివృద్ధికి రూ.12.80 లక్షల నిధులు మంజూరైనట్లు బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. గురువారం సంక్షేమ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ భవనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రధానంగా మహిళలకు అవి అవసరమన్నారు. వారి సమస్యలు చర్చించుకోవడంతోపాటు, వారి ఆర్థిక ఎదుగుదలకు సంక్షేమ భవనాలు దోహదం చేస్తాయన్నారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మహిళలు కార్పొరేటర్‌కు అందజేశారు. మహిళా సంఘం సభ్యులు పద్మ, అర్చన, అరుణ, గౌతమి, లావణ్య, లక్ష్మమ్మ, అరుణ, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులకు టెండర్లు పిలవాలి

రామంతాపూర్,ఫిబ్రవరి 27: నాచారం డివిజన్‌లోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించిన పనులకు టెండర్లు పిలవాలని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్‌ను గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మన్సురాబాద్, ఫిబ్రవరి 27: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్జెస్ కాలనీ ఫేస్‌వన్ లోని శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయం, సహారా స్టేట్స్ కాలనీలోని శ్రీ లలిత నాగలింగేశ్వర స్వామి దేవాలయం, సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఉదయం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఉపవాస దీక్షలు విరమించిన భక్తులకు జడ్జెస్ కాలనీ ఫేస్ వన్ లోని శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్, కాలనీ అధ్యక్షుడు బాల గోని అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రంగారెడ్డి, చింతల యాదయ్య, భిక్షపతి గౌడ్, భిక్షపతి సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మారుతి మందిర్ పాత మలక్‌పేటలో..

మలక్ పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని మారుతి మందిర్ పాత మలక్‌పేటలోని పార్వతీ సమేత పరమేశ్వరాలయం లో శివపార్వతుల కల్యాణ వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఒడి బియ్యం సమర్పించారు. కల్యాణానంతరం లింగోద్వ సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. ఈ అభిషేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వయంగా అభిషేకాలు చేసి తరించారు. మారుతి మందిర్ లో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో ఫౌండర్ చైర్మన్ నెంబర్ కనుమూరి సీతారామరాజు, చైర్మన్ చిట్టెంపల్లి కిరణ్ కుమార్, ఆలయ ధర్మకర్తలు సంధ్య, గడ్డం నరేందర్, బొట్టు శ్రీనివాస్, శ్యామ్ రాజ్ గౌని చంద్రయ్య, ఆర్ ప్రహ్లాద్ శర్మ, ఆలయ ఈవో రవీందర్ రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఓల్డ్ మలక్ పేటలోని ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబు సుదర్శన్, కమిటీ సభ్యులు అమర్నాథ్‌గౌడ్, చుక్క కృష్ణ, వెంకటేశ్ నరసింహరావు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న భక్తులు

పోచమ్మ ఆలయంలో అన్నదానం

మణికొండ, ఫిబ్రవరి 27: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభకు అనుబంధంగా గురువారం అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని మణికొండలో పెద్ద ఎత్తున నిర్వహించారు. మణికొండ మాజీ వార్డు సభ్యురాలు సముద్రాల వాణి రమేష్ ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ సేవ మణికొండ క్వార్టర్స్ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో పేదలకు అన్నదానం చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కందాడ రాఘవ రెడ్డి, దొడ్డి లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, శేఖరం పాల్గొన్నారు.

పింఛన్.. బాంచెన్

- ఆసరా పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వం
- మండిపడుతున్న పండుటాకులు

కందుకూరు, ఫిబ్రవరి 27 : తాము అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లను పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిచిపోయారు. పండుటాకులు, దివ్యాంగులు 14నెలలు దాటిన పింఛన్ల పెంపు ఎప్పుడంటూ, ఆశగా ఎదురు చూస్తున్నారు. లబ్ధిదారులకు ఇంకా పాత పింఛన్లనే ఇస్తున్నారని, మీరు ఇచ్చింది హామీ ఉత్తదే అని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అర్హులైన లబ్ధిదారులకు తమకు కొత్త పింఛన్లను ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు , తదితరులుకు ఇచ్చే రూ. 2016, పింఛన్‌ను రూ. 4000 వేలు, దివ్యాంగుల పింఛన్‌ను రూ. 4000 వేల నుంచి రూ. 6000లకు పెంచుతామని పలువురు నాయకులు హామీ ఇచ్చారు. 14నెలలు గడిచిన పెంపు ఎప్పుడో అంటూ ఆసరా పింఛన్ దారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆరు గ్యారంటీలు , రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అంటూ కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటున్నా, ప్రతి పథకంలోనూ ఏదో ఒక కొర్రి పెండుతూ, అర్హులను లబ్ధిదారుల జాబితాలో లేకుండా చేస్తుండటంతో పేదలకు పథకాల ఫలాలు అందడం లేదు. కొత్త పింఛన్లు పంపిణీ చేస్తామని చేయకపోవడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రతి నెల 20 లోపు చెల్లించగా, కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో లబ్ధిదారులు మండి పడుతున్నారు.

పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

పింఛన్లు పెంచండి

కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ప్పుడు తాము అధికారం లోకి రాగానే రూ, 2016ను రూ, 4000లకు పెంచుతామని చెప్పి 14నెలలు గడిచిన ఇంకా డబ్బులు పెంచ లేదు. మాట ప్రకారం పింఛన్లను పెంచాలి.

–వెంకటమ్మ, మాదాపూరు

మాటలే..చేతలు నిల్..

కాంగ్రెస్ నాయకుల మాటలే తప్ప చేతలు నిల్, అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పగా చెప్పుకొని ఓట్లు వేయించుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి 14నెలలు దాటినా ఒక్క దానిని కూడా సక్రమంగా అమలు లేదు.

–నర్సింహ, కొత్తూరు

భవిష్యత్ అంతా.. సాగు రంగానిదే..!

ప్రొఫెసర్లు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సనానిస్తున్న అధ్యాపకులు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి, 27: రానున్న కాలంలో వ్యవసాయ ,అనుబంధ రంగాలకే తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన వీసీల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ వ్యవసాయ,అనుబంధ రంగాలైన పశుపోషణ,పంటలు,కూరగాయల పెంపకంలో దేశ వ్యాప్తంగా మంచిపేరు వస్తుందన్నారు. సమష్టిగా పనిచేసి మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రధానంగా ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా డా.అల్ధా స్ జానయ్య, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ ఉపకులపతిగా రాజి రెడ్డి, పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా డా.జ్ఞాన ప్రకాశ్ లను నియమించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆయా రంగాల అభివృద్ధికి మరింత కృషిచేయాలని ఆయన సూచించారు.అనంతరం వారిని ఉద్యోగులు ,విద్యార్థుల సమక్షంలో సన్మానించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ విద్యాసాగర్, శరత్ చంద్ర, డా.భగవాన్,డీన్ నరేందర్ రెడ్డి,ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గగన్‌పహాడ్ హజ్రాత్ బాబా దర్గాలో ..

ప్రతి ఒక్కరూ దైవచింతనతో ముందుకు సాగినప్పుడే మనశాంతిగా ఉంటారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గగన్‌పహాడ్‌లోని దర్గా హజ్రాత్ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను సందర్శించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్, దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధి మహబూబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

– మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 27

అన్నదానం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 27: కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ లో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని వడ్డించారు. శ్రీరామ సేవ సమితి ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉపేందర్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ , సాయి, రాజు పాల్గొన్నారు.

ఎంఈడీ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేసి తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 24వ తేదీలోగా తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించండి

కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేస్తున్న పీ అండ్ టీ కాలనీవాసులు

బండ్లగూడ, ఫిబ్రవరి 27.. పీ అండ్ టీ కాలనీలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్రను పీఅండ్ టీ కాలనీవాసులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. తమ కాలనీలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాత్రి వేళలో రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు జరుగుతున్నారన్నారు. వెంటనే తమ కాలనీలో విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సాయంత్రం వేళలో దోమల బెడద తీవ్రంగా ఉందని దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు నదీమ్, అబ్దుల్ ఆఫీస్, ఎండీ షఫీ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోడుప్పల్, ఫిబ్రవరి 27: బోడుప్పల్ ఆంజనేయనగర్ ఫీడర్ పరిధిలోని ద్వారకానగర్ ఫేస్-1, ద్వారకా నగర్‌ఫేస్-2, అశోక్‌నగర్, గాయత్రినగర్, ఉదయలక్ష్మీనగర్ కాలనీలో మెయింటెనెన్స్‌లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు

పీర్జాదిగూడ: పీఎన్‌టీ కాలనీ, కమలానగర్ భరత్‌పురి కాలనీతోపాటు వరంగల్ జాతీయ ప్రధాన రహదా రిలో శుక్రవారం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మాల్లాపూర్:మల్లాపూర్ డివిజన్ పరిధిలో నోమా 33/11 కేవీ సూర్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యా హ్నం 1 గంటల వరకు శక్తిసాయినగర్, సూర్యనగర్,గల్మోహర్ గార్డెన్, మల్లికార్జునన గర్,గోకుల్‌నగర్, చండీయా నగర్, ఎస్ ఎస్ నగర్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీల్లో విద్యుత్ సరఫరాకుఅంతరాయం కలుగుతుందనిఏఈ నాగరాజ్ తెలిపారు